జేఈఈ మెయిన్స్‌లో మెరుపులు

విశాఖ విద్యార్థుల ప్రతిభ

ఓపెన్ కేటగిరీలో 26, 64, 75, 86, 95, 116, 38, 212, 255, 271, 294, 311, 326, 328, 380, 407, 422, 459, 461, 481, 494 ర్యాంకులు


శ్రీహర్షవర్ధన్ బి.విక్రమ్‌రాజ్

- 8 లో

మేయర్ పీఠం కూటమి కైవసం

గొలగాని హరివెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా 74 మంది సభ్యులు ఓటు

63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్‌అఫీషియో సభ్యులు... అనుకూలంగా ఓటు వేసిన ముత్తంశెట్టి ప్రియాంక

- సమావేశానికి వైసీపీ, సీపీఐ, సీపీఎం కార్పొరేటర్లు దూరం
- జీవీఎంసీ ఎదుట టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల సంబరాలు


అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా చేతులెత్తిన ఎంపీలు ఎం.శ్రీభరత్, సీఎం రమేశ్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పి.గణబాబు, పంచకర్ల రమేశ్‌బాబు, కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ, జనసేన, బీజేపీ కార్పొరేటర్లు

విశాఖపట్నం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకుంది. వైసీపీకి చెందిన ప్రస్తుత మేయర్ గొలగాని హరివెంకటకుమారిపై శనివారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. కొత్త మేయర్ ఎన్నికకు త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుంది.

నాలుగేళ్ల కిందట జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ అత్యధిక వార్డులను గెలుచుకోవడంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి మేయర్‌గా ఎన్నికయ్యారు. గత ఏడాది జరిగిన సాధారణ ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీకి చెందిన కార్పొరేటర్లు దాదాపు సగం మంది టీడీపీ, జనసేన, బీజేపీల్లో చేరిపోయారు. దీంతో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కూటమి నేతలు భావించారు. అయితే నాలుగేళ్ల తర్వాతే అవిశ్వాసం పెట్టాలన్న నిబంధన కారణంగా సాధ్యపడలేదు. గత నెల 18 నాటికి మేయర్ పదవీకాలం నాలుగేళ్లు పూర్తవ్వడంతో 21న కూటమి కార్పొరేటర్లు 57 మంది సంతకాలతో మేయర్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్‌కు నోటీసు అందజేశారు. దానిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ... మిగతా 8వ పేజీలో

డ్రోన్ల నిఘాతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

- గంజాయి రవాణా ముఠాలపై ఉక్కుపాదం
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు
- ఎస్పీ తుహిన్ సిన్హా

[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

'జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నాం. ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి జిల్లా మీదుగా గంజాయి రవాణా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతున్నాం. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం' అని 'ఆంధ్రజ్యోతి'కి శనివారం ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు.


తుహిన్ సిన్హా, ఎస్పీ

ప్రశ్న: శాంతి భద్రతల పరిరక్షణకు ఎటువంటి ప్రణాళిక అమలు చేస్తున్నారు?.


జవాబు: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, హింసాత్మక సంఘటనలు జరిగినా, జరిగే అవకాశం ఉన్నా, అదుపు చేసేందుకు 30 మంది ఏఆర్ కానిస్టేబుళ్లలో ప్రత్యేక యాక్షన్ టీమ్‌ను రంగంలోకి దించేందుకు సిద్ధంగా ఉంచాం. జిల్లాలో 3,005 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా కొనసాగిస్తున్నాం. డ్రోన్ కెమెరాల విజువల్స్‌ను ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశాం.

ప్రశ్న: గంజాయి రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలేమిటి?.

జవాబు: జిల్లాలో 5 చెక్ పోస్టులు, 32 డైనమిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిఘా కొనసాగిస్తున్నాం. అనుమానితుల ఆధార్ వెరిఫికేషన్ చేసి పాత నేరస్థులను గుర్తించి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?.

జవాబు: లంకెలపాలెం నుంచి పాయకరావుపేట వరకు ... మిగతా 8వ పేజీలో




దుకాణాల నుంచి ఈ- వ్యర్థాలు సేకరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్. చిత్రంలో ఎమ్మెల్యే రాజు, తదితరులు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర అందరికీ స్ఫూర్తి కావాలి

- నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి
- కలెక్టర్ విజయకృష్ణన్

చోడవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దీని వల్ల కలిగే లాభాలను అందరూ గ్రహించి స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. శనివారం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ భవనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఒక్క రోజుకే పరిమితం కారాదని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఆమె కోరారు. స్థానిక ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ గ్రామాల్లో ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని, ప్రతి పంచాయతీలో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ... మిగతా 8వ పేజీలో

29న సీఎం విశాఖ రాక

30న చందనోత్సవం నాడు సింహాద్రి అప్పన్నకు పట్టువస్త్రాల సమర్పణ

- విశాఖలో పలు ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభింపజేసేందుకు అధికారుల ఏర్పాట్లు
- జాబితాలో మల్టీ లెవెల్ కారు పార్కింగ్ బిల్డింగ్ 'ది డెక్', హెలికాప్టర్ మ్యూజియం



విశాఖపట్నం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 29న విశాఖపట్నం రానున్నారు. 30వ తేదీన సతీమణితో కలిసి సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనం చేసుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయించేందుకు ... మిగతా 8వ పేజీలో



ఉమ్మడి జిల్లాలో 1,139 టీచర్ పోస్టులు

- ఎస్జీటీ 574, స్కూల్ అసిస్టెంట్ 560, జువెనైల్ పాఠశాలల్లో 5 ఖాళీలు
- డీఎస్సీ షెడ్యూల్ విడుదల
- నేడు నోటిఫికేషన్

విశాఖపట్నం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ ఉపాధ్యాయులకు తీపికబురు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన డీఎస్సీ షెడ్యూల్‌ను ప్రభుత్వం శనివారం రాత్రి విడుదల చేసింది. గత ఏడాది సీఎంగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే టీచర్ల నియామకాలకు చేసిన తొలి సంతకం చేశారు. అన్ని అడ్డంకులు తొలగిన తరువాత ఇప్పుడు షెడ్యూల్ జారీచేశారు. నోటిఫికేషన్‌ను ఆదివారం విడుదల ... మిగతా 8వ పేజీలో



'బాలల సంరక్షణ అందరి బాధ్యత'



మాట్లాడుతున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారిణి రమ్య

మునగపాక, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): బాలల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారిణి వి.రమ్య అన్నారు. గంటవానిపాలెంలో బాలల సంరక్షణపై శనివారం జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షులుగా మహిళా పోలీసు కన్వీనర్‌గా మొత్తం 11 మందితో కమిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. బాల్య వివాహాలు అరికట్టడం, బాల కార్మికులను గుర్తించడం, వేధింపులు నిరోధించడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సర్పంచ్ కోన వెంకటలక్ష్మి, శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

బకాయిల కోసం ఉపాధి కూలీల ఆందోళన



యర్రవరంలో పని ప్రదేశంలో ఆందోళన చేపడుతున్న ఉపాధి కూలీలు

అచ్యుతాపురం రూరల్, ఏప్రిల్ 19, (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన బకాయిలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము డిమాండ్ చేశారు. మండలంలోని యర్రవరంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో టెంట్లు వేయాలని, పనిముట్లు అందజేయాలని, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. అంతేకాకుండా రోజు కూలీని ఆరు వందల రూపాయలకు పెంచాల్సిందిగా ఆయన కోరారు.

హరిపురం విద్యార్థులకు క్రీడా సామగ్రి వితరణ

అచ్యుతాపురం రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా మక్కువను పెంచుకోవాలని హరిపాలెం హైస్కూల్ గణిత శాస్త్రం ఉపాధ్యాయుడు ఎంజే పట్నాయక్ అన్నారు. పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహకరంగా తన సొంత డబ్బుతో వాలీబాల్, త్రోబాల్, నెట్‌లను కొనుగోలు చేసి శనివారం ప్రధానోపాధ్యాయుడు శ్రీపాద రవి చేతుల మీదుగా పీఈటీ ధర్మిరెడ్డి రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత కాలనీలో దోమల మందు పిచికారీ

మునగపాక, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి దళిత కాలనీలో దోమల నివారణ మందు పిచికారీ చేయించామని సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు. నాలుగు రోజులుగా సాయంత్రం సమయంలో వర్షం కురుస్తుండడంతో దోమల పెరిగిపోయాయని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం అంబేడ్కర్ కాలనీలో దోమలమందును పిచికారీ చేయించామని చెప్పారు.



ఎలమంచిలిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మునిసిపల్ సిబ్బంది



మునగపాకలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అధికారుల బృందం

పరిసరాల పరిశుభ్రతపై ప్రతిన

▸ పలు గ్రామాల్లో అధికారులు ర్యాలీలు ▸ ఎలమంచిలిలో ఈ-వేస్ట్ కలెక్షన్‌పై అవగాహన కల్పించిన మునిసిపల్ కమిషనర్

ఎలమంచిలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వీధుల్లో పారవేయకుండా ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్‌కు అందించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మునిసిపల్ కమిషనర్ ప్రసాదరాజు కోరారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఈ-వేస్టుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడేసిన, పాడైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను బయట పారవేయడం వల్ల అనేక అనర్థాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందన్నారు. వీటిని కలెక్షన్ సెంటర్‌కు అందించాలన్నారు. అలాగే, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. అనంతరం పలుచోట్ల డ్రైన్లలో పూడికతీత పనులు చేపట్టారు. ప్రజారోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏఈ గణపతి సుబ్బారావు, మెప్మా సీఎంఎం పద్మావతి తదితరులతో పాటు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

మునగపాక : ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణను అంతా చేపట్టాలని ఎంపీడీవో ఎం.ఉషారాణి, తహసీల్దార్ ఆది ఉమామహేశ్వరరావు సూచించారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లలో, పరిసరాల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను ఈ- వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైకింగ్ చేసి ముప్పు లేకుండా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

అచ్యుతాపురం : స్థానిక గ్రంథాలయంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి డి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు అంతా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

రాంబిల్లి : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని, ఈ దిశగా గ్రామాలను తీర్చిదిద్దాలని యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు



రాంబిల్లి మండలం హరిపురంలో మొక్క నాటుతున్న రంగనాయకులు

అన్నారు. మండలంలోని హరిపురంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం సచివాలయం పరిధిలోని పలు చోట్ల మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ ఇళ్లలోని చెత్తను తడి, పొడిగా వేరుచేరి పారిశుధ్య సిబ్బంది అందజేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధూళి దేముడమ్మ, గ్రామ నాయకులు ధూళి అప్పలనాయుడు, బుజ్జి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ధూళి అప్పారావు, పంచాయతీ కార్యదర్శి వి.గంగరాజు, సచివాలయం, అంగన్‌వాడీ, వెలుగు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

▸ అనకాపల్లి ఆస్పత్రికి తరలింపు

రాంబిల్లి, ఏప్రిల్ 19, (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం రాంబిల్లి సంతబయలు వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలివి. కొత్తపట్నం గ్రామానికి చెందిన చెల్లూరు భాగ్యాలు తన భర్తతో బైక్‌పై వస్తుండగా సంతబయలు వద్దకు చేరుకునే సరికి సిగ్నల్ లేకుండా తొట్టి ఆటో వెనక్కి మళ్లిస్తుండడంతో ఢీకొట్టింది. ఈ ఘటనలో భాగ్యాలు రెండు కాళ్లకు గాయాలు కావడంతో వెంటనే అనకాపల్లి ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నాగేంద్ర తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆస్పత్రి, అగ్నిమాపక సిబ్బంది

ఎలమంచిలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : అగ్ని ప్రమాదాలు జరగకుండా అంతా అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖాధికారి రాంబాబు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం ఇక్కడి విజ్జు దంత వైద్యశాలలో ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడారు. ఆసుపత్రుల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు, జరిగిన అనంతరం తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. అనంతరం ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆసుపత్రి వైద్యులు సింహాద్రి నాయుడు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

అచ్యుతాపురం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో ఘనంగా నిర్వహించనున్నట్టు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు శనివారం విలేకరులకు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు ఈ వేడుకలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, చంద్రబాబు అభిమానులు పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు..

జాతీయ స్థాయి రగ్బీ జట్టులో అచ్యుతాపురం క్రీడాకారులు



క్రీడాకారులను అభినందిస్తున్న శేషగిరిరావు తదితరులు

అచ్యుతాపురం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు అచ్యుతాపురం క్రీడాకారులు ఎంపికయారని రగ్బీ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎన్‌వీ జగదీశ్ తెలిపారు. అస్సాంలో ఈ నెల 23, 24 తేదీల్లో జరగనున్న పోటీలకు అచ్యుత కళాశాల విద్యార్థిని ధర్మిరెడ్డి వసంత, కైట్స్ కళాశాల విద్యార్థిని బొట్ట సంధ్య ఎంపికైనట్టు ఆయన చెప్పారు. వీరిని అచ్యుత కళాశాల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు అభినందించారు.

నేడు బండమ్మతల్లి అనుపోత్సవం



సబ్బవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండలం లోని ఆరిపాక, పెదయాతపాలెం, చిన యాతపాలెం గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత బండమ్మతల్లి అను పోత్సవం ఆదివారం జరగనుంది. ఇందుకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి విశేష పూజలు ప్రారంభం కానున్నాయన్నారు. మధ్యాహ్నం అమ్మవారి ఊరేగింపు, అనుపోత్సవం ఉంటుందన్నారు.

విద్యుత్ షాక్ మృతుడు గవరపాలెం వాసి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీబీ కాలనీలో గల స్వీట్ల తయారీ కేంద్రంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వ్యక్తి గవరపాలేనికి చెందిన విల్లూరి రాజా (46)గా ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. స్వీట్ల తయారీ కేంద్రంలో సిల్వర్ సామానులపై విద్యుత్ వైరు తెగిపడి ఉండడాన్ని గమనించకుండా సామానులను తీసే క్రమంలో శుక్రవారం షాక్‌కు గురయ్యాడన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ





కె.సత్యసాయి, శ్రీనివాస్ భగవాన్

పాయకరావుపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పాయ కరావుపేట శ్రీప్రకాష్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఇందుకు సంబంధించి విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్. విజయ్‌ప్రకాష్‌వివరాలు అందజేశారు.. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ విద్యార్థి కె.సత్యసాయి శ్రీనివాస్ భగవాన్ 77వ ర్యాంకు, డేవిడ్ జాన్సన్‌దేవి 2948వ ర్యాంకు సాధించారన్నారు. అలాగే, జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి తమ విద్యార్థులు 23 మంది అర్హత సాధించారని తెలిపారు. ఈ విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్, ప్రిన్సిపాల్ వీవీ ఎస్ఎస్ భానుమూర్తి, అకడమిక్ ఇన్‌చార్జి డి.శ్రీలక్ష్మితోపాటు అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

'పేట'లో రన్ ఫర్ జీసస్



రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్న క్రైస్తవ సోదరులు

పాయకరావుపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పాయకరావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో రన్ ఫర్ జీసస్ పేరిట సువార్త సమైక్య ర్యాలీని క్రైస్తవ సోదరులు ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక తాండవ వంతెన నుంచి వై జంక్షన్ వరకు జరిగిన ఈ ర్యాలీలో పలువురు పాస్టర్లతోపాటు సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ల సంఘం అధ్యక్షులు ఎం.ప్రేమ్‌కు మార్, ఉపాధ్యక్షులు పిల్లి ప్రకాష్, కార్యదర్శి పీటర్, కోశాధికారి బండి అనిల్, సువార్తరాజు, పెద్దలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర సాధనే లక్ష్యం

పాయకరావుపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో రాజీవ్‌నగర్‌కాలనీ, దుర్గాకాలనీ తదితర ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు, టీడీపీ నాయకులు, సిబ్బంది పరిసరాలు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎ.జయప్రకాశరావు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ సీహెచ్.చంద్రశేఖర్, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి శివరామ్‌తోపాటు టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యుడు కశింకోట సత్తిబాబు తోపాటు టీడీపీ నాయకులు గూటూరు శ్రీనివాసరావు, పల్లా విలియంకేరి, జూరెడ్డి ప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నక్కపల్లి: నక్కపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన ప్రతిజ్ఞ, ర్యాలీ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శచీదేవి, ఎంపీడీవో సీతారామరాజు పాల్గొన్నారు. మొబైల్ షాప్స్, ఎలక్ట్రికల్ షాప్స్ వద్ద



పాయకరావుపేట దుర్గాకాలనీలో పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం



నక్కపల్లిలో ఎలక్ట్రికల్ వ్యర్థాలను సేకరిస్తున్న అధికారులు

వ్యర్థాలను సేకరించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వ్యర్థాల సేకరణకు స్టాల్స్ ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాల నుంచి ఎలక్ట్రికల్ వ్యర్థాలను సేకరించి తుమ్మపాల సంపద కేంద్రానికి తరలిస్తామని ఎంపీడీవో చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, బీజేపీ నాయకులు కోసూరి శ్రీను,పి.నానాజీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. వేంపాడు ఆయుష్ ఆస్పత్రి వద్ద డాక్టర్ రఘుఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. వేంపాడు, ఉపమాక, కాగిత, న్యాయంపూడి, గొడిచెర్ల గ్రామాల్లోనూ ఈ కార్యక్రమాలు చేపట్టారు.

ఎస్. రాయవరం: వెంకటాపురంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అమకంటి అబద్ధం, ఆ పార్టీ నాయకులు ముప్పిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ సిబ్బందితో కలిసి కార్యాలయంలో గల గదులను శుభ్రం చేశారు.

చంద్రబాబు జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

నక్కపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు హోం మంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో నాయకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ముందుగా ఉదయం 9-30 గంటలకు స్థానికంగా వున్న హోం మంత్రి అనిత క్యాంప్ కార్యాలయం వద్ద చంద్రబాబు బర్త్ డే కేక్ కట్ చేసి, పలు సేవా కార్యక్రమాలను హోం మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం 10-30 గంటలకు ఉపమాక వెంకన్న ఆలయాన్ని దర్శించుకుని చంద్రబాబు పేరిట ఆలయంలో పూజలు చేయనున్నట్టు టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ చెప్పారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



సమావేశం నిర్వహిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శచీదేవి

నక్కపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ శచీదేవి అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల జీవనోపాధి కోసం వార్షిక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో ఏరియా కో-ఆర్డినేటర్ సత్యవేణి, ఏపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్. రాయవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొరుప్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్నందున ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంటుందని అనకాపల్లి ఏపీఈపీడీసీఎల్ ఈఈ కె రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. చిన ఉప్పలంలోని ఆక్వా సర్వీసులు, కొరుప్రోలు కాయిల్ పరిశ్రమలతో పాటు గుడివాడ, గుర్రాజుపేట, లక్ష్మీపతిరాజుపేట, పెదఉప్పలం, కొత్తపోలవరం, రేవుపోలవరం, చినఉప్పలం, వాతాడ, బంగారమ్మపాలెం గ్రామాల్లో వినియోగదారులు సహకరించాలని కోరారు.

సారా బట్టీలపై దాడి.. ముగ్గురి అరెస్టు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ అధికారులు శనివారం మండల గ్రామాల్లో సారా తయారీపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ జి.శ్రీనివాసరావు అందించిన వివరాలివి.. శనివారం ఎక్సైజ్ ఎస్ఐలు మురళీ మోహనరావు, వీఎల్ ప్రశాంతి సిబ్బందితో మండలంలోని రాజ వరం, రాజానగరం, పెదరాంభద్రపురం తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి ఒక పురుషుడు, ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 50 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకోవడంతోపాటు నాటు సారా తయారీకి నిల్వ ఉంచిన సుమారు 200 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. నిందితులను రిమాండ్‌కి తరలించినట్టు ఆయన తెలిపారు.

మందుగుండు సామగ్రి గొడౌన్ల పరిశీలన



అరట్లకోట శివారున బాణా సంచా నిల్వ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దారు సత్యనారాయణ, సీఐ అప్పన్న తదితరులు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాయకరావుపేట, అరట్లకోట గ్రామాల శివారులో ఉన్న మందుగుండు సామగ్రి గొడౌన్లను శనివారం తహశీల్దార్ జి. సత్యనారాయణ, సీఐ జి.అప్పన్న, ఫైర్, ఇంజనీరింగ్ తదితర అధికారులు పరిశీలించారు. కైలాసపట్నంలో బాణా సంచా పేలుడు ప్రమాదం నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కమిటీ మందుగుండు సామగ్రి నిల్వ కేంద్రాలను పరిశీలించింది. ఈ సందర్భంగా గొడౌను నిర్మాణం స్ట్రక్చర్, ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, లైసెన్సులు పరిశీలించారు. యజమానిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇక్కడ లైసెన్స్ తదితర అనుమతులన్నీ బాగానే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ కచేరి, రీసర్వే డీటీ రాజేంద్రప్రసాద్, ఈవోపీఆర్‌డీ చంద్రశేఖరరావు, ఫైర్ ఆఫీసర్, లేబర్ ఆఫీసర్, తూనికలు, కొలతలు అధికారులు పాల్గొన్నారు.

'మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం'



సత్యవరంలో టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభిస్తున్న కూటమి నాయకులు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన నాయకులు తోట నగేశ్, గెడ్డం బుజ్జి అన్నారు. మండలంలోని సత్యవరంలో శనివారం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రంలో 45 నుంచి 90 రోజులపాటు టైలరింగ్‌లో శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణలో 70 శాతం హాజరు తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి క్లస్టర్ ఇన్‌చార్జీలు కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, సర్పంచ్ సఖిలేటి రాము, టీడీపీ నాయకులు చింతకాయల రాంబాబు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారంపై సమావేశం

ఎస్. రాయవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల ప్రత్యేక అధికారిణి, డిప్యూటీ కలెక్టర్ మనోరమ అధ్యక్షతన భూ సమస్యల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయి స్పందనలో ఫిర్యాదు చేసిన వేమగిరి గ్రామానికి చెందిన రైతుతో ఆమె మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సర్వసిద్ధిలో దళితల స్మశానవాటికకు సంబంధించిన ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ జె రమేశ్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో పూర్ణసాయి ప్రతిభ

ఎస్. రాయవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ (ఎన్‌టీఏ) ఫలితాల్లో మండలంలోని ధర్మవరం అగ్రహారానికి చెందిన మామిడి పూర్ణసాయి ప్రతిభ కనబరిచాడు. అనకాపల్లిలోని నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన పూర్ణసాయి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 116 ర్యాంకు సాధించినట్టు శనివారం కళాశాల ఏజీఎం ఎన్ సింహాచలం ప్రకటనలో తెలిపారు. పూర్ణసాయి తండ్రి శివ నాగేశ్వరరావు ఓ ప్రవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు.



'పౌష్టికాహారంతోనే ఆరోగ్యం'

సబ్బవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పౌష్టికాహారం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమని ఎంపీపీ బోకం సూర్యకుమారి అన్నారు. ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సీడీపీవో లలితకుమారి ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందేలా అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేకాధికారి రమామణి, ఎంపీడీవో పి.పద్మజ, తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, ఎంఈవో రవీంద్రబాబు, డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రయోజనాలను వివరించారు. వైస్ ఎంపీపీ-2 మామిడి లక్ష్మి, సర్పంచ్ పడాల వెంకటరమణ, బండారు శ్రీను, బలిరెడ్డి కనకరాజు పాల్గొన్నారు.

వీకేపీసీ పీఐఆర్ బృహత్తర ప్రణాళికను అమలు చేయాలి

▸▸ అధికారుల అవగాహన సదస్సులో సంస్థ వైస్ చైర్మన్ విశ్వనాథన్

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం, కాకినాడ పెట్రో కెమికల్, పెట్రోలియం పెట్టుబడుల ప్రాంతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (వీకేపీసీ పీఐఆర్) 2041 బృహత్తర ప్రణాళికను సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని అమలు చేయాలని సంస్థ వైస్ చైర్మన్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడారు. బృహత్తర ప్రణాళిక, ముఖ్యమైన సమస్యలు, పరిశ్రమలు, రోడ్లు, పోర్టులను కలుపుతూ అభివృద్ధి చర్యల కోసం కావాల్సిన సమాచారాన్ని అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నివాసిత ప్రాంతాలు, నీటి వనరులు, ప్రభుత్వ భూముల వివరాలను అసోసియేట్ సౌత్ ఏషియన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఇచ్చి బృహత్తర ప్రణాళికలో పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న విశ్వనాథన్, చిత్రంలో జేసీ జాహ్నవి తదితరులు



ఎన్టీఆర్ వైద్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు

▸▸ 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'లో వక్తలు ▸▸ పరిశుభ్రతపై పలుచోట్ల ప్రతిజ్ఞ

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఇళ్లలో, పరిసరాల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన ఈ- వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైకింగ్ చేసి ముప్పు లేకుండా చేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యర్థాల సేకరణ, వాటి పునర్ వినియోగంపై ప్రజలలో సరైన అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ-వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం, వెండి, ప్లాటినమ్ వంటి లోహాలను వెలికి తీయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి టౌన్ : ఇక్కడి ఎన్టీఆర్ వైద్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది శ్రమదానం చేపట్టారు. అనంతరం వైద్యాలయం ఎదుట పరిసరాల పరిశుభ్రతకు నిరంతరం ప్రాధాన్యతం ఇస్తామని అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు.

కొత్తూరు : ఏఎంఏఎల్ కళాశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.జయబాబు ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇద్దామని ప్రతి చేశారు. వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్‌కుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్ జగదీశ్, బీఎం నాయుడు, ఎ.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని మొగలిపురంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గండి అరుణ, ఎంపీటీసీ తమరాన సన్యాసమ్మ, వివిధ శాల అధికారులు అంతా కలిసి గ్రామంలో చెత్తను ఊడ్చి సంపద కేంద్రానికి తరలించారు. అనంతరం స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. అలాగే, ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీవీఎస్ మూర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తమరాన బంగారునాయుడు, అంగటి నానాజీ, సత్యనారాయణ, రాము, కార్యదర్శి రజనీ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కొత్తూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం చినసంపతిపురం వద్ద శనివారం రాత్రి ద్విచక్ర వాహనదారుడు ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడని అనకాపల్లి రూరల్ ఎస్ఐ జి.రవికుమార్ తెలిపారు. రావికమతం మండలానికి చెందిన రాపేటి శ్రీను (30) అనకాపల్లి నుంచి వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్టు చెప్పారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరించి, కేసు నమోదు చేశామన్నారు.

చోరీ సొత్తుతో నిందితుడి అరెస్టు

పరవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మార్కెట్ సమీ పంలో లాలం రవణమ్మ ఇంట్లో ఈ నెల 15న జరి గిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. రవణ మ్మ ఇంట్లోని చెక్క పెట్టెలో భద్రపరిచిన ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు, 20 తులాలు వెండి పట్టీలు, కొంత నగదును ఎత్తికెళ్లిపోయిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితుడ్ని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ విష్ణుస్వరూప్ తెలిపారు. క్లూస్‌టీమ్ సేకరించిన వేలిముద్రల ఆధారంగా నిందితుడు మునగపాక మండలం తిమ్మరాజుపేటకు చెందిన ఎస్.జగ్గఅప్పారావు అలియాస్ సంతోశ్‌గా గుర్తించా మని, తహసీల్దార్ కార్యాలయం సమీపంలో అతన్ని శనివారం చాకచక్యంగా పట్టుకు న్నామని చెప్పారు. బాధితురాలుకు నిందితుడు గతంలోనే పరిచయం ఉన్న ట్టు విచారణలో తేలిందన్నారు. నిందితుడ్ని పట్టుకోవడంలో చురుకైన పాత్ర పోషించిన ఎస్ఐ కృష్ణారావు, మహిళా ఎస్ఐ మహాలక్ష్మి, ఏఎస్ఐ బీవై.నా యుడు, హెడ్ కానిస్టేబుల్ సాయిసంతోశ్, కానిస్టేబుళ్లు నాయుడు, నాగేంద్రలను అభినందించారు. ఈ సమావేశంలో సీఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పరిమితికి మించి క్వారీ రాయి తరలిస్తున్న లారీకి రూ. 70,300 జరిమానా

కొత్తూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పరిమితికి మించి క్వారీ రాయి తరలిస్తున్న లారీకి రూ.70,300 జరిమానా విధించినట్టు అనకాపల్లి రూరల్ ఎస్ఐ జి.రవికుమార్ తెలిపారు. శనివారం సాధారణ తనిఖీల్లో భాగంగా అనకాపల్లి మండలం బవులవాడ వద్ద లారీని అదుపులోకి తీసుకొని పరిశీలిచంగా, పరిమితికి మించిరాయి తరలిస్తున్నట్టు గుర్తించామన్నారు. అనంతరం ఆర్టీవోకు వాహనాన్ని అప్పగించగా పై విధంగా జరిమానా విధించినట్టు చెప్పారు.

నూకాంబిక నెల పండుగ ఘటాల ఊరేగింపు



ఘటాల ఊరేగింపు ప్రారంభించిన దృశ్యం

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్రుల రాధ్య దేవత అనకాపల్లి నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరలో భాగంగా ఘటాల ఊరేగింపు శనివారం రాత్రి ప్రారంభమైంది. ఈనెల 26, 27 తేదీల్లో అమావాస్య సందర్భంగా నెల పండుగ చాటింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీను, ఈవో వెంపలి రాంబాబు, జాతర ప్రత్యేకాధికారిణి శోభారాణి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



చంద్రబాబు జన్మదిన వేడుకల్లో మళ్ల సురేంద్ర

అనకాపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నంలోని దసపల్లా హోటల్‌లో తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు.


















అరకులోయలో ర్యాలీ ప్రారంభిస్తున్న దొన్నుదొర


కలెక్టరేట్‌లో చెత్త సేకరిస్తున్న అధికారులు



పాడేరులో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ ఆధ్వర్యంలో...

స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

» ఆర్టీసీ విజయనగరం రీజియన్ చైర్మన్ దొన్నుదొర

» స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీలు

అరకులోయ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆర్టీసీ విజయనగరం రీజియన్ చైర్మన్, టీడీపీ అరకు ఇన్‌చార్జి సియ్యారి దొన్నుదొర అన్నారు. మండల కేంద్రంలో పెదలబుడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, టీడీపీ నాయకుడు పెట్టెలి దాసుబాబు, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో లవరాజు,వార్డుమెంబర్లు ఆధ్వర్యంలో స్వచ్ఛతా ర్యాలీని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ ఇకపై పట్టణంలో సె ల్, ఎలక్ట్రికల్ దుకాణాలనుంచి వచ్చే వ్యర్థాల రీసైక్లింగ్‌కు ప్రభుత్వం ఈ-వ్యర్థాల కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ ప్రత్యేక కేంద్రాలకు ఇళ్లు, దుకాణాలలో పాడైపోయిన మొబైల్ ఫోన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తరలించి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్టు దొన్నుదొర వివరించారు. సర్పంచ్ దాసుబాబు పర్యాటక ప్రదేశమైన అరకులోయకు దేశ, విదేశాల్లో గుర్తింపు ఉన్న దృష్ట్యా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ,ఎంపిడివో లవరాజు, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీని చేపట్టారు.

కలెక్టరేట్‌లో 'స్వచ్ఛ దివస్'

పాడేరు: స్థానిక కలెక్టరేట్‌లో అధికారులు స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయ పరిసర ప్రాంతాల్లోని చెత్తా చెదారాన్ని ఏరివేసి శుభ్రం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత అధికారులతో స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, డీపీఆర్‌వో పి.గోవిందరాజులు, డివిజనల్ పీఆర్‌వో పి.రాములు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

జి.మాడుగుల:పర్యావరణాన్ని రక్షించడం అందరిపై ఉందని ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆర్.అప్పలనాయుడు చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం ఇక్కడి రేంజ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం రేంజ్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమం ద్వారా చెత్తను ఊడ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వోలు జె.శ్రీరాములు, వివి.నాయుడు, విజయనిర్మల, బీట్ అధికారులు ఎస్‌కే. సంధ్య, జె మాధవి, కె.సత్తిబాబు, ఎం.బాలన్న పాల్గొన్నారు.

కొయ్యూరు: నిరుపయోగంగా ఇళ్లలో ఉన్న ప్లాస్టిక్, సెల్‌ఫోన్లు ఇతర వ్యర్థ సామగ్రి తమకు అందిస్తే వాటిని రీసైక్లింగ్‌కు పంపిస్తామని రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం సూచించారు. రాజేంద్రపాలెం సచివాలయ సిబ్బందితో కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


డుంబ్రిగుడ కళాశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

ప్లాస్టిక్ నివారించాలి: కలెక్టర్

జి.మాడుగుల: ప్లాస్టిక్ నివారించాలని కలెక్టర్ దినేశ్‌కుమార్ స్పష్టం చేశారు. మండలంలోని సింగర్భ పంచాయతీ కేంద్రం సమీపంలో చెత్త సంపద కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహ శిలఫలకాన్ని ఆవిష్కరించారు. చెత్త సంపద కేంద్రం నిర్వహణకు గ్రామంలో డ్వాక్రా సంఘాల గ్రూపులను నియమించాలని సిబ్బందికి సూచించారు. వారికి వేతనాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, సబ్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజు, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీపీ అప్పలరాజు, సర్పంచ్ కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పాలిథిన్ వినియోగంపై జరిమానా

పెదబయలు: మండల కేంద్రంలో దుకాణాల్లో శనివారం స్థానిక ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ రంగారావు తమ సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు.ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న యజమానులకు జరిమానాలు విధించారు. మండల కేంద్రం ప్రధాన కూడలిలో ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ రంగారావు ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో రేంజర్ రాజేశ్ సమక్షంలో లక్ష్మీపేట బీట్‌లోని సీకరి పంచాయితీ బొడ్డపుట్టులో గిరిజనులతో సమావేశమై ఈ-వేస్ట్ పై అవగాహన కల్పించారు. అనంతరంగిరిజనులకు ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ వెంకటరమణ, ఈవోపీఆర్‌డీ నర్సింగరావు, ఎఫ్ఎస్‌వో సృజన, బీట్ ఆఫీసర్ అనూష,కొండలరావు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణానికి మేలు

డుంబ్రిగుడ: మొక్కలతోనే పర్యావరణానికి మేలు చేకురుతుందని ఇన్‌చార్జీ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. డుంబ్రిగుడ కళాశాల ఆవరణలో విద్యార్థినులు మొక్కలు నాటారు. అనంతరం కళాశాల నుంచి ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాడేరురూరల్: పాడేరుసర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, ఈవోపీఆర్డీ ఆర్‌వీఎస్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ పాల్గొన్నారు. డీపీవో బి.లవరాజు, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ విశ్వామిత్ర, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఐటీడీఏలో అధికారులు వీఎస్.ప్రభాకరరావు, ఎం.వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రాంగణం, కార్యాలయంలో ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలను తొలగించారు. ఐటీడీఏ పరిపాలనాధికారి ఎం.హేమలత, ఏపీవో పబ్లిసిటీ పి.రాములు, పీఐయూ ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, ట్రైకార్ సహాయకులు సీతారామయ్య, వెలుగు ఏపీఎం వీఎస్ ప్రసాద్, ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి మాట్లాడారు. అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ కా ర్యక్రమంలో ఐక్యూసీ కో-ఆర్డినేటర్ వి.కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి జి.గౌరీశంకరరావు, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్. టీఎన్.రసూల్, ఎన్ఎస్ఎస్ పీవోలు వి.రమేశ్‌బాబు, జానకీరామ్, అచ్యుత్, ఎన్జీవో సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీలేరు: సీలేరులో ఏపీ జెన్‌కో ఇంజనీర్లు, , ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, డీఏవీ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది స్వచ్ఛ అంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్‌కో ఏడీఈలు టి. అప్పలనాయుడు, దుర్గాశ్రీనివాస్, ఏఈ సురేశ్ పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలోని రెవెన్యూ ఉద్యోగులు రెవెనూ కార్యాలయం, సంపద కేంద్రం పరిసరాలను శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో డీటీలు సీతారామ్, దుమంతి సత్యనారాయణ, వీఆర్వో లింగాలు పాల్గొన్నారు.


సీలేరులో ప్రతిజ్ఞ చేస్తున్న జెన్‌కో అధికారులు


పెదబయలులో దుకాణాలు తనిఖీ చేస్తున్న ఎంపీడీవో


కొయ్యూరు: రాజేంద్రపాలంలో వ్యర్థాల సేకరణ

నేటి నుంచి చింతలవీధి మోదకొండమ్మ ఉత్సవాలు

పాడేరురూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి):గిరిజన ప్రజల ఆరాధ్యదైవం చింతల వీధి మోదకొండమ్మ ఉత్సవాలను ఆదివారం నుంచి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు తెలిపారు.


అమ్మవారు

చింతలవీధిలో అమ్మవారి ఉత్సవాలు మూడురోజులు పాటు నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చింతలవీధి జంక్షన్‌లో నిసతకం వద్దకు ఉత్సవ విగ్రహాలు, ఘటాలతో భారీ ఊరేగింపుగా వెళ్లి అక్కడ ప్రతిష్ఠిస్తామన్నారు. 22న ఉత్సవాలు ముగిసిన తరువాత ఈ నెల 24న అమ్మవారి జన్మదిన వేడుకలను ఘనంగా చేపట్టనున్నామని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు.

ఎనీమియా బాధితుడికి రక్తాన్ని సమకూర్చిన రెడ్ క్రాస్

పాడేరురూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎనీమియాతో బాధపడుతు జిల్లా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న 12 నెలల బాలుడు గోచారి రియాన్స్‌కి హివెహెలైటిక్ ఓ పాజిటివ్ రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ పాడేరు బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి గౌరీశంకరరావు అందిచారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా ప్రభుత్వాసుపత్రి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఈరక్తం సమకూర్చారు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


రక్తాన్ని అందిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి గౌరీశంకరరావు

'స్థానిక సంస్థల్లో టీడీపీ గెలుపే లక్ష్యం'


అనంతగిరి: సమావేశంలో టీడీపీ నాయకులు..

అనంతగిరి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు అన్నారు. స్థానిక ఓ రిసార్ట్స్ వద్ద శనివారం ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు అప్పారావు, నాయకులు ఆనందరావు, జోగులు, దేముడు, సర్పంచ్ అప్పారావు, రాజ్‌కుమార్, జగన్‌బాబు, నిర్మల, లక్ష్మణ్‌రావు, నరేంద్ర, రంజిత్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: భీరం పంచాయతీ సలిమరేంగిలో సర్పంచ్ మాధుల రత్నకుమారి, వంజరి పంచాయతీ పరిధిలో టీడీపీ సభ్యత్వాల గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతరలో భక్తులకు ప్రత్యేక సదుపాయాలు

చింతపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): స్థానిక ముత్యాలమ్మ జాతరలో ప్రభుత్వ పరంగా భక్తులకు ప్రత్యేక సదుపాయాల కల్పించనున్నట్టు టీడీపీ పాడేరు నియోజక వర్గం ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. శనివారం పార్టీ ముఖ్య నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ప్రసిద్ధి చెందిన చింతపల్లి ముత్యాలమ్మ జాతర లో అమ్మవారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. వీరికి పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఏఎస్ దినేశ్ కుమార్‌ని కోరామన్నారు. జాతరలో భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కలెక్టర్ వివిధశాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. జాతర నాలుగురోజులూ ట్యాంకర్లతో మంచి నీటి సరఫరా చేసేందుకు కలెక్టర్ రూ.3.5లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. అమ్మవారి ఆలయంలో భక్తులు విశ్రమించేందుకు మండపం, క్యూలైన్లు కోసం బారికెడ్లు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెడిరెడ్ల బేతాళుడు, టీడీపీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, సర్పంచ్ చింతర్ల సునీల్, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, టీడీపీ నాయకులు రీమల ఆనందరావు, మహేంద్ర, సోమేశ్, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గిడ్డి ఈశ్వరి

జాతరలో పటిష్ఠమైన భద్రత: ఎస్పీ

ముత్యాలమ్మ జాతరలో పోలీసుశాఖ పటిష్ఠమైన భద్రత కల్పించనున్న ఎస్పీ అమిత్ బర్దర్ అన్నారు. శనివారం అన్నవరం, చింతపల్లి పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు రికార్డులను పరిశీలించి ఎస్పీ సం తృప్తి వ్యక్తం చేశారు. అన్నవరంలో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న నూతన పోలీసు స్టేషన్‌ని ఆయన పరిశీలించారు. పోలీసులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతర కోసం అదనపు పోలీసులను నియమిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. వినోద్ బాబు, ఎస్సైలు వెంకట రమణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైసీపీ పాలనతోనే ఉత్తరాంధ్ర వెనుకబాటు

» జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ ధ్వజం


మాట్లాడుతున్న జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

పాడేరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వైసీపీ గత ఐదేళ్ల పాలనలో ఉ త్తరాంధ్ర ప్రాంతం ఎంతో వెనుకబాటునకు లోనైందని టీడీపీ అరకులోయ పార్లమెంటరీ అధ్యక్షుడు, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ధ్వజమెత్తారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి వనరుల దోపిడీకి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చిందని, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి రాయలసీమ ప్రాంత నేతలను రప్పించి, స్థానిక నేతలకు కనీస ప్రాధాన్యత లేకుండా చేశారన్నారు. ఈ మంత్రులు, ఎమ్మెల్యేకు సైతం కనీస అధికారం, గౌరవం లేకుండా చేశారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేస్తూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారిస్తుందన్నారు. టీడీపీ నేతలు పాండురంగస్వామి, బాకూరు వెంకటరమణ, టి.సత్యనారాయణ, కామేశ్వరరావు, సూర్యకాంతం, కొమ్మా రమా, మహేశ్వరి, చప్పలి శంకర్, బుక్కా రాజేంద్ర, మురళీ పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులతో అడవుల పునరుద్ధరణ: డీఎఫ్‌వో

చింతపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో అడవులు పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు డీఎఫ్‌వో వై. వెంకట నరసిహరావు అన్నారు. శనివారం డివిజన్ అటవీశాఖ అధికారులు, ఉద్యోగులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత విధులు నిర్వహిస్తు మృతి చెందిన అటవీశాఖ ఉద్యోగులకు నివాళి అర్పించారు. ఈసందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో క్షీణించిన 16 అటవీ ప్రాంతాలను గుర్తించామన్నారు. ఈ చోట్ల సీఆర్ఎస్ నిధులతో అడవులను అభివృద్ధి చేస్తామన్నారు. గత ఏడాది ఉపాధి హామి పథకం నిధులతో 6.6లక్షల మొక్కలను వివిధ నర్సరీల్లో అభివృద్ధి చేసి ఈఏడాది రైతులతోపాటూ అటవీ ప్రాంతాల్లో నాటేందుకు కార్యచరణ రూపొందించామన్నారు. అటవీశాఖ కాంపా పథకం ద్వారా అదనపు నిధులకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండగా ప్రజలకు చైతన్యం కల్పిస్తున్నామన్నారు. అటవీ సంపద సంరక్షణకు చెక్‌పోస్టుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం విధుల్లో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారులు అప్పారావు, బీఎల్‌కే పాత్రుడు, శివరంజిని, భార్గవర్మ, వెంకటరావు, డీఆర్వో వెంకటరాజు పడాల్ పాల్గొన్నారు.


మృతి చెందిన ఉద్యోగులకు నివాళి అర్పిస్తున్న డీఎఫ్‌వో వెంకట నరసింహరావు

'పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడులను అరికట్టాలి'

పాడేరురూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పశ్చిమ బెంగాల్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విశ్వహిందూపరిషత్ జిల్లా ప్రతినిధులు, కార్యకర్తలు శనివారం పాడేరులో నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ ప్రతినిధులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో తక్షణమే రాష్ట్రపతి పాలన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు కూడా రామకృష్ణ పరమహంస, జిల్లా సంఘటనా కార్యదర్శి ఈరే మల్లిబాబు, జిల్లా ధర్మప్రచార ప్రముఖ్ రీమెల అప్పలరాజు, వర్తన లక్ష్మయ్య, బి.రామ్మూర్తి పాల్గొన్నారు.


డీఆర్‌వోకు వినతిపత్రం అందిస్తున్న వీహెచ్‌పీ ప్రతినిధులు

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక శారద నికేతన్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల వ్యవస్థాపకురాలు దివంగత డి.శారద చిత్రపటానికి ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. శారద ట్రస్ట్ మేనేజ్మెంట్ అడ్వైజర్ రోజా కిరణ్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి, ప్రిన్సిపాల్స్ మత్స్యరాజు, చిరంజీవులు, యూటీఎఫ్ నేతలు రాజు, గోపి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

గూడెంకొత్తవీధి: మండలంలో విద్యుత్ లైన్లు మరమ్మతులు చేపడుతున్నందున ఈనెల 21న సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నట్టు ఈపీడీసీఎల్ పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీకేవీధి, సప్పర్ల, దుప్పులవాడ, ధారకొండ వినియోగదారులు గమనించాలన్నారు.

గంజాయి సాగు చేస్తే కేసులు

» పాడేరు డీఎస్పీ షాభాజ్ అహ్మద్


యువతకు వాలీబాల్ కిట్లు అందజేస్తున్న డీఎస్పీ అహ్మద్, ఎస్ఐ షణ్ముఖరావు

జి.మాడుగుల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గంజాయి సాగు, రవాణాకు దూరంగా ఉండాలని పాడేరు డీఎస్పీ షాభాజ్ అహ్మద్ గిరిజనులకు సూచించారు. మండలంలోని లువ్వాసింగి పంచాయతీ మారుమూల సంగులోయ గ్రామంలో శనివారం ఆయన సందర్శించి మాట్లాడారు. గంజాయి సాగు, రవాణా నేరమని, గంజాయికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన కాఫీ, మిరియాలు సాగుపై గిరిజనులు దృష్టి పెట్టాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలపై అవగాన పెంపొందించుకోవాలని స్పష్టం చేశారు. యువత వ్యసనాలకు ఆకర్షితులు కాకూడదని, స్థానికంగా ఉపాధి మార్గాలు ఎంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలతో కలిసి డీఎస్పీ, స్థానిక ఎస్ఐ షణ్ముఖరావు థింసా నృ త్యం చేశారు. యువతకు వాలీ బాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సర్పంచ్ కె.అప్పలమ్మ, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి


ఐటీడీఏ వద్ద నిరసన తెలుపుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

పాడేరురూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఎన్‌హెచ్ఎం ద్వారా విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా సేవలందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలని గత రెండేళ్లగా పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించక పోవడం విచారకమన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి మండల పరిధిలోని పీహెచ్‌సీల వద్ద శాంతియుతంగా నిరసనలు తెలిపారు. అధికారులు స్పందించకుంటే 22న జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేపడతామన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన విద్యార్థి

పాడేరురూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పాడేరు నీలకంఠానగర్‌కు చెందిన సమర్థి నందివర్ధన్ నిహాల్ జేఈఈ మెయిన్స్‌లో 98.4 పర్సంటైజ్‌తో సత్తాచాటారు. దీంతో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి శనివారం ఆ విద్యార్థిని పార్వతీపురంలో అభినందించారు. నీలకంఠానగర్‌కు చెందిన సమర్థి రఘు, ఊర్వసి దంపతుల పెద్ద కుమారుడు నందివర్ధన్ నిహాల్ మన్యం జిల్లా పార్వతీపురం జోగంపేట ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ చదువుతూ ఆన్‌లైన్ కోచింగ్‌లో జేఈ మెయిన్స్‌లో మంచి ర్యాంక్ సాధించారు. దేశ వ్యాప్త ఎస్టీ కేటగిరిలో 137వ ర్యాంక్ రావడంతో ఇంటర్ ఎంపీసీ గ్రూపులో 959 మార్కులను సాధించాడు.


జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన యువకుడిని అభినందిస్తున్న మంత్రి సంధ్యారాణి

పాడేరులో ఘనంగా రన్‌ఫర్ జీసస్



పాడేరులో రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న క్రైస్తవులు

పాడేరురూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పాడేరులో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో గత 14 ఏళ్లుగా చేస్తున్న ఈ కార్యక్రమంలో బిషప్ సీహెచ్. దైవకృప, పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్, యునైటెడ్ క్రిష్టియన్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. పాస్టర్ శామ్యూల్ జాన్ ప్రార్థనలు చేయగా బి.రవిప్రకాష్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్‌టీసీ కాంప్లెక్స్ నుంచి పాత బస్టాండ్ మీదుగా సుండ్రుపుట్టులోని చర్చి వరకు ఈ ర్యాలీ సాగింది. యూసీవైఏ ఫౌండర్, చీఫ్ ఆర్.జాన్, పాస్టర్స్ వి.మోసెస్, ఎం.బాబూరావు, పి.ఫ్రెడ్రిక్, జి.తిమోతి తదితరులు యేసు పునరుత్థానంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సీహెచ్.బుచ్చయ్య, ప్రేమ్‌కుమార్, ఎం.డానియల్, వి.మత్స్యరాజు, డి.రవికుమార్, గ్లోరియస్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు మెరుగైన వైద్యం: డీఎంహెచ్‌వో

చింతపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించినట్టు డీఎంహెచ్‌వో జమాల్ బాషా అన్నారు. శనివారం తాజంగి, లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అన్నవరం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. చిన్నారులకు ఆయన స్వయంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఎపిడమిక్ సీజన్ ప్రారంభం కావడంతో పీహెచ్‌సీల్లో వైద్యులు ప్రజలకు అన్ని వేళలా అందుబాటులోఉండాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు సకాలంలో వైద్యం అందించాలని ఆదేశించామన్నారు. వైద్య సిబ్బంది గర్భిణులు ఆస్పత్రిలేనే ప్రసవం పొందేలా ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో దోమల మందు పిచికారీ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు సంతోష్‌కుమార్, భవాని పాల్గొన్నారు.

దివ్యాంగులకు వృత్తినైపుణ్య కోర్సుల్లో శిక్షణ: కలెక్టర్

చింతపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు వృత్తినైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నట్టు కలెక్టర్ ఏఎస్ దినేశ్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు పరికరాలు పంపిణీ గుర్తింపు శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ శిబిరానికి కొయ్యూరు మండలం నుంచి తక్కువ మంది హాజరుకావడంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు విస్తారాకుల తయారీ, చింతపిక్కలు తీత వంటి వృత్తుల్లో శిక్షణతోపాటు, బ్యాంక్‌ల నుంచి రుణాలు అందజేస్తామన్నారు. టీడీపీ పాడేరు నియోజక వర్గం ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి, ఎంపీపీ కోరాబు అనుషదేవి, డీఎల్‌పీవో పీఎస్ఎన్ కుమార్, ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్వర్ణలత పాల్గొన్నారు.


దివ్యాంగులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేశ్ కుమార్

చింతపల్లి: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ దినేశ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన పోషన్ పక్వాడ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత గర్భిణులకు జేసీ అభిషేక్ గౌడ, గిడ్డి ఈశ్వరితో కలిసి సీమంతాలు చేశారు.

హుకుంపేట సంతలో ఉచిత వైద్య శిబిరం

హుకుంపేట ఏప్రిల్19 ఆంధ్రజ్యోతి; యూనిక్ హస్పిటల్ వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం హుకుంపేట ప్రతి శనివారం జరిగిన వారపు సంతలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో యూనిక్ వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు లక్షణుడు, తులసీరావు, కొమ్మ రమ,సాగరి సత్యవతి ,నూకరాజు సాగరి తదితరులు పాల్గొన్నారు.



నర్సీపట్నంలో స్వచ్ఛ ఆంధ్రా ర్యాలీ ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి

ఉత్సాహంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

నర్సీపట్నం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాల్లో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. నర్సీపట్నం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం చేశారు. పెదబొడ్డేపల్లి ఆర్డీవో బంగ్లా నుంచి కూడలి వరకు చేపట్టిన ర్యాలీని చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి ప్రారంభించారు. అనంతరం పెదబొడ్డేపల్లి కూడలిలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు పాత మునిసిపల్ కార్యాలయం వద్ద ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరణ కేంద్రాన్ని 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధుబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సురేంద్ర, ట్రైనీ డీఎస్పీ చైతన్య, ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మాకవరపాలెంలో...

మాకవరపాలెం: మండలంలోని రాచపల్లి, కొత్తపాలెం, తూటిపాల, మాకవరపాలెం పీహెచ్‌సీల పరిధిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేకాధికారి రామోహన్‌రావు సూచించారు. అనంతరం తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, వైద్యాధికారి సీతామహాలక్ష్మి, ఎంపీపీ రుత్తల సర్వం, జడ్పీటీసీ సభ్యురాలు పెట్ల సత్యవేణి, రాచపల్లి సర్పంచ్ సీతారాముడు, టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్‌వై పాత్రుడు, ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి, టీడీపీ, బీజేపీ నాయకులు జోగిపాత్రుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండలో...

గొలుగొండ: మండలంలోని పాకలపాడు, చీడిగుమ్మల, గుండుపాల, గొలుగొండ, మల్లంపేట, కొత్తఎల్లవరం గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం మెరుగుకు శనివారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాజేశ్, గౌరి, వెంకటరమణ, సర్పంచులు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేటలో...

కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురం, చోద్యం, కొంగసింగి, పాతకృష్ణాదేవిపేట తదితర గ్రామాల్లో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ కె.శ్రీనివాస్, ఎస్‌ఐ తారకేశ్వరావు, అటవీ శాఖ రేంజ్ అధికారి శ్రీనివాసరావు, కార్యదర్శులు కుమార్, అప్పారావు, పవన్, అశోక్, సర్పంచులు లోచల సుజాత, రఘురామ్, అదపు రెడ్డి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాతవరంలో...



నాతవరం: గుమ్మిడిగొండలో చెత్తాచెదారం తొలగిస్తున్న అధికారులు

నాతవరం: మండల కేంద్రంతో పాటు గుమ్మిడిగొండ, మర్రిపాలెం తదితర గ్రామాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎక్కడికక్కడ చెత్తాచెదారాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు తొలగించారు. గుమ్మిడిగొండలో తాండవ నదిపై పేరుకుపోయిన ఇసుక, చెత్తను అధికారులు తొలగించారు. అలాగే నాతవరంలో ఎలక్ట్రికల్ వ్యర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మూర్తి కార్యదర్శి శేషు, మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ, నాయకులు చింతకాయల ప్రశాంత్, సుర్ల అచ్చియ్యనాయుడు పాల్గొన్నారు.

చోడవరంలో...

చోడవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి, ఎన్ఎస్ఎస్ పీవోలు మాల్యాద్రి, రత్నభారతి, బిచ్చమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోలుగుంటలో...



స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

రోలుగుంట: మండల వ్యాప్తంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. రోలుగుంటలో మండల ప్రత్యేకాధికారి జి.మనోహర్, ఎంపీడీవో నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. రోలుగుంటలోని పలు ఇళ్లు, దుకాణాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. రోడ్లపై చెత్త, వ్యర్థాలు పడేయకూడదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

రావికమతంలో...

రావికమతం: మండలంలో ప్రత్యేక అధికారి వసంతరావు ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గర్నికం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఈ-వేస్ట్ పరికరాలు సేకరించారు. వీటిని వృథాగా ఎక్కడబడితే అక్కడ పారేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని మండల ప్రత్యేకాధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నబాబు, వ్యవసాయాధికారి సీతారామస్వామి, ఈవోపీఆర్డీ భానోజీరావు, కార్యదర్శి స్వామి, టీడీపీ నేత పాలు శ్రీను పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో...

బుచ్చెయ్యపేట: మండలంలోని వడ్డాది గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, టీడీపీ నాయకులు దొండా నరేశ్, అప్పారావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సచివాలయ పరిసరాల్లో రోడ్లపై చెత్తను ఊడ్చారు. తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

చీడికాడలో...

చీడికాడ: ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలనకు అందరూ ముందుకు రావాలని మండల ప్రత్యేకాధికారి కేఎల్ఎన్.మూర్తి కోరారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామంలో ప్లాస్టిక్ వస్తువులను సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమసుందర్రావు, పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవరాపల్లిలో...

దేవరాపల్లి: మండలంలోని బి.కింతాడ గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అవగాహన ర్యాలీ చేశారు. రహదారులపై చెత్త వేయరాదని, పారిశుధ్యం బాగుంటే ఆరోగ్యంగా జీవించగలమని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు బూరే బాబూరావు, కడిం నాగేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

దేవాలయం చెంతనే చెత్తాచెదారం

పార్థసారథి ఆలయం ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలు
మద్యం సీసాలు పగులుకొట్టి పడేస్తున్న మందుబాబులు
భక్తుల ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు, పోలీసులు



మాడుగుల పార్థశారథిస్వామి ఆలయం ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం, చెట్ల కింద ఖాళీ మద్యం సీసాలు

మాడుగుల రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఖాళీ జాగా కనబడిందంటే చాలు మందుబాబులు సిట్టింగ్ ప్రదేశంగా మార్చేసుకుంటున్నారు. అది ఆలయ ప్రాంతమా? బడి పక్కన ఉందా? అనేది ఆలోచన లేకుండా ఎంచెక్కా తమ స్థావరంగా మలచుకుని మకాం వేసేస్తున్నారు. అక్కడితో ఆగకుండా మద్యం తాగేసి విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. చెత్తాచెదారాన్ని అస్తవ్యస్తంగా పడేస్తున్నారు. మాడుగుల మండల కేంద్రంలోని ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు కూత వేటు దూరంలో ఉన్న పార్థశారథిస్వామి ఆలయ పరిసరాలను తమకు అడ్డాగా మార్చేసుకున్నారు.

పార్థసారథిస్వామి ఆలయానికి ఓ పక్కగా చింత, మర్రి చెట్లు ఉన్నాయి. ఈ చెట్ల కింద ప్రదేశాన్ని మందుబాబులు తమ అడ్డాగా మార్చుకుంటున్నారు. అక్కడే మద్యం తాగి తినుబండారాలు తెచ్చుకున్న పాలిథిన్ కవర్లు, డిస్పోజబుల్ గ్లాసులు తదితర వ్యర్థాలను అక్కడే పారేస్తున్నారు. అక్కడితో ఆగకుండా మద్యం తాగిన తర్వాత విచక్షణ మరిచి ఖాళీ మద్యంసీసాలను పగలగొట్టేస్తున్నారు. భక్తులు నీడ కోసం వాహనాలు నిలిపి చల్లదనంలో సేదతీరేందుకు వెళ్లగా అక్కడి పరిస్థితిని చూసి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గాజు పెంకులు, చెత్తాచెదారంతో నిండిపోయిన ఆలయ పరిసరాలను చూసి మనోవేదన చెందుతున్నారు. పగటి పూట కంటే రాత్రి వేళల్లో ఇక్కడి పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నదని స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దేవదాయ శాఖ అధికారులు, పోలీసులు తక్షణమే స్పందించి మందుబాబులపై తగిన చర్యలు చేపట్టాలని, బహిరంగ మద్యపాన సేవనంపై నిఘా పెట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

మండల సర్వసభ్య సమావేశంలో
ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు... హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు

మాడుగుల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజారాం అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో చేస్తున్న కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం ఎమ్మెల్యే బండారు ప్రసంగించారు. ప్రతీ గ్రామం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అధికారులు పెట్టుకోవాలని చెప్పారు. వేసవి కారణంగా ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు. అలాగే తొలకరి వర్షాల కారణంగా మారు మూల గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు వస్తాయని, అక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైవాడ నుంచి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలకు తాగు, సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అంతకు ముందు ఎంపీపీ రాజారాం మాట్లాడుతూ క్వారీలకు వెళ్లే భారీ లారీల వల్ల రహదారులు పాడవుతున్నాయని, పీఆర్ రోడ్లకు ఆర్‌అండ్‌బీ నిధులు మళ్లించి నిర్మాణం చేపట్టాలని చెప్పారు. దానికి తమ సహకారం అందిస్తూ తీర్మానాలు చేసి ఇస్తామని చెప్పగా, ఎమ్మెల్యే బండారు స్పందిస్తూ ఆర్‌అండ్‌బీ నిధులు పీఆర్‌కి మళ్లిస్తే వారు అడిగిన విస్తీర్ణం సమకూర్చేలా సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో వెలమ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పివిజి.కుమార్, ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వయంభూ విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న ఐఏఎస్‌లు



స్వయంభూ విఘ్నేశ్వరుడిని దర్శించుకుంటున్న ఐఏఎస్‌లు

చోడవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరుడిని శనివారం ముగ్గురు ఐఏఎస్‌లు దర్శించుకున్నారు. సీనియర్ ఐఏఎస్, జిల్లా ప్రత్యేకాధికారి గిరీశ, కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చారు. ఈ సందర్భంగా స్వయంభూ ఆలయంలో ఎమ్మెల్యే రాజు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. విఘ్నేశ్వరుడికి పూజలు చేసిన అనంతరం అర్చకులు, ఎమ్మెల్యే రాజు ఐఏఎస్‌లను ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, దేవదాయ శాఖ ఈవో సత్యనారాయణ, ఆలయ కమిటీ ప్రతినిధులు పసుమర్తి సాంబ, శ్రీనివాస్, అర్చకులు చలపతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా వేదిక



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాట్లాడుతున్న అధికారులు

చీడికాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి కేఎల్ఎన్.మూర్తి చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖండివరం గ్రామానికి చెందిన డోకల అచ్చిబాబు తమ ఇంటి స్థలాన్ని కొంత ఆక్రమించి బోయిదాపు కిరణ్ కుటుంబీకులు గృహనిర్మాణం చేశారని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టారు. ఇది కోర్టు పరిధిలో ఉన్నందున ఇంజక్షన్ ఆర్డర్ పూర్తయ్యేవరకూ ఏమీ చేయలేమని ఫిర్యాదుదారులకు అధికారులు తేల్చి చెప్పారు. అలాగే చీడికాడలో తమ భూమి గాలి సోమరాజు ఆక్రమించాడని గాలి సన్యాసమ్మ ఫిర్యాదు చేయగా, ఇద్దరికీ ముందుగా నోటీసులు అందించారు. అయితే విచారణకు ఇద్దరు గైర్హాజరు కావడంతో వచ్చే వారానికి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమసుందర్రావు, తహసీల్దార్ కిశోర్‌లింకన్, ఏఎస్ఐ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి



అర్జీదారులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు

మాకవరపాలెం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యలు ఉంటే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పరిష్కరించుకోవాలని మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు సూచించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమస్యలపై శనివారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా తాడపాల, పైడిపాల, లచ్చన్నపాలెం గ్రామాల్లో భూ సమస్యలపై విచారణ చేశారు. మండల స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి, డీటీ నూకరాజు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



సీమంతాలు చేస్తున్న డ్వామా పీడీ పూర్ణిమాదేవి

కె.కోటపాడు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకుంటేనే గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని డ్వామా పీడీ ఆర్.పూర్ణిమాదేవి చెప్పారు. ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీమంతాలు చేసి, ఆరోగ్య రక్షణపై గర్భిణులకు అవగాహన కల్పించారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో మంగతాయారు, సూపర్‌వైజర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేంచుకుని చదవాలి

» యూపీ ట్రాఫిక్ నిర్వహణ అదనపు డీజీపీ కిల్లాడ సత్యనారాయణ



శాఖా గ్రంథాలయంలో పోటీ పరీక్షలు పుస్తకాలుతో కిల్లాడ సత్యనారాయణ

నర్సీపట్నం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేంచుకుని చదవాలని ఉత్తరప్రదేశ్ ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతా విభాగం అదనపు డీజీపీ కిల్లాడ సత్యనారాయణసూ చించారు. శనివారం నర్సీ పట్నం శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. అలాగే భవనం నుంచి వేడి దిగకుండా భవనం శ్లాబ్‌కు కూల్ పేయింట్ వేయించడానికి నగదు అందజేశారు. పిల్లలు పుస్తకాలు చదువుకోవడానికి బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఓ లక్ష్యాన్ని నిర్దేంచుకుని అనుకున్న సాధించే వరకు కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిని దమయంతి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్, అగ్నిమాపక అధికారి అప్పలస్వామి పాల్గొన్నారు.

చోడవరంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ



చోడవరం రహదారిపై రన్ ఫర్ జీసస్ ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

చోడవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం వివిధ సంఘాలకు చెందిన క్రైస్తవులు రన్‌ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రన్ కార్యక్రమం స్థానిక గాంధీ గ్రామంలో ప్రారంభమై పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగింది. కార్యక్రమంలో వివిధ చర్చిల పాస్టర్లు, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

పేద విద్యావంతులకు గ్రంథాలయాలే ఆసరా

» మాజీ వీసీ ముర్రు ముత్యాలనాయుడు



పుస్తకాలు అందజేస్తున్న మాజీ వీసీ ముత్యాలనాయుడు

చీడికాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యావంతులకు గ్రంథాలయాలే ఆసరాగా నిలుస్తాయని మాజీ వీసీ ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. చీడికాడ గ్రంథాలయానికి జనరల్ నాలెడ్జికి సంబంధించి 91 పుస్తకాలను గ్రంథాలయ అధికారి జోగేశ్వరికి శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధనవంతులైతే పుస్తకాలు కొనుగోలు చేసుకొని గ్రూప్స్ పరీక్షలకు వెళతారని, గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యవంతులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొడ్డు శ్రీనివాసరావు, మహాలక్ష్మినాయుడు, ముర్రు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన

చోడవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రమాదాలపై వైద్య సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం ఎస్‌ఐ రామస్వామి, ఆసుపత్రి వైద్యాధికారి వినయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రచారం

రోలుగుంట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కుసర్లపూడి ఉపాధ్యాయులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనుల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య అందిస్తున్నట్టు చెప్పారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, బ్యాగు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పాటుపడదాం

చీడికాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): విద్యా బుద్ధులు నేర్పిన పాఠశాల అభివృద్ధికి పాటుపడతామని తురువోలు హైస్కూల్ పూర్వ విద్యార్థి, ఉప సర్పంచ్ పీటీ.బాబు పిలుపునిచ్చారు. తన స్నేహితులతో కలిసి శనివారం హైస్కూల్‌కు గౌతమబుద్ధుడి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కె.రామకృష్ణ, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు జీపీఏ.నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశు వ్యాధులపై అప్రమత్తత అవసరం

మాకవరపాలెం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పశు వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని మాకవరపాలెం, రాచపల్లి పశు వైద్యాధికారులు మణిదీప్, అనిల్ సూచించారు. తామరంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వారు పలు సూచనలు చేశారు. పశువులకు గర్భకోశ, వివిధ వ్యాధులపై పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే 125 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గౌరీపట్నంలో కాలేయ దినోత్సవం

చోడవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గౌరీపట్నం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో శనివారం వడ్డాదికి చెందిన అతిథి దేవోభవ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ కాలేయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేయం ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంస్థ నిర్వాహకులు ఆరిపాక కామేశ్వరరావు వివరించారు. వడదెబ్బ తగలకుండా హోమియోపతి మందును విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు లక్ష్మి, పీవీఎస్ఎన్ గంగాధర్, కె.పద్మకుమారి, కృష్ణారావు, శ్రీనివాసరావు, కె.మల్లేశ్వరరావు, హైమావతి పాల్గొన్నారు.

పేలిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

» నాతవరంలో తప్పిన పెను ప్రమాదం

నాతవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం నాతవరం పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో విద్యుత్ ట్రాన్స్‌ఫిర్మర్ ఒక్కసారిగా పేలిపోయి మంటలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో పక్కనే ఉన్న వివిధ దుకాణాలు ఇంకా తెరవకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ట్రాన్స్‌కో ఏఈ చంద్రమౌళి సిబ్బందితో వచ్చి పాత విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించారు. మధ్యాహ్నం కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

» ఒకరి అరెస్టు.. నలుగురిపై కేసు నమోదు



బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

రావికమతం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో చీమలపాడు పంచాయతీ శివారు జెడ్.జోగుంపేట గ్రామ సమీప కొండ ప్రాంతంలో నాటుసారా స్థావరాలపై మాడుగుల ఎక్సైజ్ ఎస్‌ఐ ఎల్.ఉపేంద్ర ఆధ్వర్యంలో శనివారం విస్తృత దాడులు నిర్వహించారు. గ్రామ సమీపంలోని జీడిమామిడి తోటలు, కొండ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా 104 లీటర్ల నాటుసారా, 40 కిలోల నల్ల బెల్లం, పది కిలోల అమ్మోనియా లభ్యమయ్యాయి. అలాగే సారా తయారికి సిద్ధంగా ఉంచిన 2,400 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. అదే గ్రామానికి చెందిన ఒక మహిళను ఆరెస్ట్ చేయగా, మరో నలుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ ఉపేంద్ర తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్‌ఐ ఎం.శ్రీనివాసరెడ్డి, హెచ్‌సీ అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో ఇద్దరి అరెస్టు

చోడవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గంజాయి అక్రమంగా రవాణా చేస్తు న్న తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులను శనివారం పోలీసులు పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు గంజాయితో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో సంచరిస్తున్న తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన మదన్‌బాలాజీ, ఎస్.దినేశ్‌లను పట్టుకుని, వారి నుంచి సుమారు నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు ఎక్సైజ్ సీఐ కేవీపీ నాయుడు తెలిపారు.



మేయర్ పీఠం కూటమి కైవశం

... 5వ పేజీ తరువాయి

అవిశ్వాస తీర్మానంపై ఏప్రిల్ 19న కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే కౌన్సిల్‌లో 2/3 వంతు సభ్యులు మద్దతు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం 97 మంది కార్పొరేటర్లు, 14 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు...మొత్తం 111 మంది ఓటుహక్కు కలిగినవారు ఉన్నారు. వీరిలో 2/3 వంతు అంటే 74 మంది అవిశ్వాసానికి మద్దతు తెలపాల్సి ఉంటుంది. అయితే నోటీస్ ఇచ్చే సమయానికి కూటమికి అంత బలం లేకపోవడంతో...తమ కార్పొరేటర్లను వైసీపీ నేతలు వెంటనే (గత నెల 23న) బెంగళూరు తరలించారు. అక్కడ నుంచి శ్రీలంక, కేరళ పర్యటనకు తీసుకువెళ్లారు. మరోవైపు కూటమి నేతలు తమ కార్పొరేటర్లను మలేషియా తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా?, వీగిపోతుందా?...అనే ఉత్కంఠ నెలకొంది. అయితే నాలుగు రోజుల కిందట వైసీపీ నేత బెహరా భాస్కరరావు, కార్పొరేటర్లుగా ఉన్న తన భార్య, కోడలితో సహా జనసేనలో చేరిపోయారు. అదేవిధంగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుమారుడు, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి కూడా జనసేనలో చేరారు. దీంతో కూటమి బలం 74కి పెరిగింది. కానీ సీపీఐ, సీపీఎం కార్పొరేటర్లు అవిశ్వాస సమావేశానికి దూరంగా ఉంటున్నట్టు ప్రకటించడం, తమతో ఉన్న కార్పొరేటర్లకు వైసీపీ నేతలు గాలం వేస్తుండడంతో కూటమి నేతలు కంగారుపడ్డారు. ఎవరైనా వెళ్లిపోతే ఆ లోటును పూడ్చుకునేందుకు తమ ప్రయత్నాలు ప్రారంభించారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి వరకూ హైడ్రామా నెలకొంది. చివరకు మలేషియాలో ఉన్న కూటమి కార్పొరేటర్లు శుక్రవారం రాత్రి నగరానికి చేరుకోగా, వారిలో 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత తప్పించుకుని కేరళలోని వైసీపీ క్యాంపునకు చేరిపోయారు. మేజిక్ ఫిగర్ 74 అయితే తమ వద్ద 73 మంది మాత్రమే ఉండడంతో కూటమి నేతలు ఆందోళనకు గురయ్యారు. అయితే ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసిన ఆరో వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక అవిశ్వాస తీర్మానంపై జరిగే సమావేశానికి హాజరుకావడంతోపాటు మద్దతు తెలిపేలా ఒప్పించడంలో సఫలీకృతులయ్యారు.

అవిశ్వాసానికి 74 మంది సభ్యుల మద్దతు

కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎంఎన్ హరేంధిరప్రసాద్ అధ్యక్షతన జీవీఎంసీ కౌన్సిల్‌హాల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. కూటమి కార్పొరేటర్లంతా రెండు బస్సుల్లో నేరుగా హోటల్ నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. సమావేశం ప్రారంభించడానికి అవసరమైన కోరం ఉండడంతో అవిశ్వాస తీర్మానాన్ని ఎన్నికల అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ సభ్యులందరికీ చదివి వినిపించారు. మేయర్‌పై అవిశ్వాసానికి మద్దతు తెలిపేవారు చేతులు ఎత్తాలని కోరగా 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు చేతులు ఎత్తారు. వ్యతిరేకించేవారు, తటస్థంగా ఉండేవారు చేతులు ఎత్తాలని కలెక్టర్ కోరగా, ఎవరూ చేతులు ఎత్తకపోవడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గినట్టు కలెక్టర్ ప్రకటించారు. ఈ ప్రక్రియను నాలుగు వీడియో కెమెరాల్లో రికార్డు చేయించారు. అవిశ్వాస తీర్మానం నెగ్గి, మేయర్ పీఠం కూటమి వశం కావడంతో జీవీఎంసీ కార్యాలయం బయట కూటమి అభిమానులు పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కాగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి నాలుగేళ్ల పాలనలో జీవీఎంసీలో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు జరగడంతో ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందని, అందుకే అవిశ్వాస తీర్మానం పెట్టామని జనసేన నగర అధ్యక్షుడు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు జనసేన కార్పొరేటర్లు, ఎక్స్‌అఫీషియో సభ్యులు మేయర్‌పై అవిశ్వాసం నెగ్గేలా శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు.

27 మంది కార్పొరేటర్లపై వైసీపీ ఫిర్యాదు

అవిశ్వాస తీర్మానంపై జరిగే సమావేశానికి వైసీపీ నుంచి గెలిచిన కార్పొరేటర్లు హాజరుకాకూడదని, అలాగే తీర్మానానికి మద్దతుగా ఓటు వేయకూడదని ఆ పార్టీ విప్ జారీచేసింది. అయితే టీడీపీ, జనసేనల్లో చేరిన వైసీపీకి చెందిన 27 మంది కార్పొరేటర్లు సమావేశానికి హాజరవడంతోపాటు అవిశ్వాసానికి మద్దతు తెలుపుతూ చేతులు ఎత్తారు. దీంతో పార్టీ విప్‌ను ఉల్లంఘించిన వారి జాబితాను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.ఎస్.హరేంధిరప్రసాద్‌కు ఆ పార్టీ నేత తైనాల విజయ్‌కుమార్ అందజేశారు. వారం రోజుల్లోగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

మూడు గిరి నాగుల హల్‌చల్

- భయాందోళనలో గ్రామస్థులు, రైతులు
- రెండు పాములను పట్టుకున్న స్నేక్ క్యాచర్లు




రెండు గిరి నాగులను పట్టుకుంటున్న స్నేక్ క్యాచర్లు

దేవరాపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెండు గ్రామాల్లో మూడు గిరి నాగులు హల్‌చల్ చేశాయి. మారేపల్లి సమీప పొలాల్లో రెండు పాములు కనిపించాయి. రైతులు చూస్తుండగానే ఇవి పుట్టలో దూరాయి. దీంతో భయాందోళనకు గురైన రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. శనివారం ఉదయం స్నేక్ క్యాచర్ అక్కడికి చేరుకుని గంట పాటు శ్రమించి ఒక పామును పుట్టలో నుంచి బయటకు తీశారు. దాన్ని పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచి పెట్టారు.

అలాగే దేవరాపల్లి శారదానది వద్ద గిరి నాగు కనిపించడంతో రైతులు పరుగులు తీశారు.

విద్యుత్ సబ్ స్టేషన్ వెనుక ఉన్న సబ్బవరపు కల్లాల్లోకి పాము రావడంతో, స్నేక్ క్యాచర్ కృష్ణకు రైతులు సమాచారం ఇచ్చారు. మాజీ సైనికుడు అల్లు శ్రీనువాసరావు సహకారంతో స్నేక్ క్యాచర్ కృష్ణ పామును పట్టుకున్నారు. కాగా పాములు కనిపిస్తే 8142827308, 9985312242 నంబర్లకు సమాచారం ఇవ్వాలని స్నేక్ క్యాచర్ సూచించారు.

బాణసంచా పేలుడు ఘటనలో మరొకరి మృతి

పది చేరిన మృతుల సంఖ్య

కోటవురట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కైలాసపట్నంలో ఈ నెల 13న జరిగిన బాణసంచా కర్మాగారంలో పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మడగల జానకీరామ్ (50) శనివారం ఉదయం మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య 10కి చేరింది. కైలాసపట్నం గ్రామానికి చెందిన జానకీరామ్ 15 సంవత్సరాల నుంచి ఈ గ్రామంలో తోడల్లుడు అప్పికొండ తాతబ్బాయి(పల్లయ్య) పేరుతో బాణసంచా తయారీ కేంద్రం నడుపుతున్నారు. ఆయన స్వగ్రామం ఎస్.రాయవరం మండలం భీమవరం కాగా, అత్తవారింది కోటవురట్ల మండలం చౌడువాడ. అయితే తోడల్లుడు తాతబ్బాయికి కైలాసపట్నం గ్రామంలో వ్యవసాయ భూములు ఉన్నాయి. దీంతో తాతబ్బాయి పేరు మీద వ్యాపారం ప్రారంభించారు. తండ్రి నుంచి వారసత్వంగా బాణసంచా తయారీ వృత్తిని కొనసాగించారు. ఆయనకు భార్య అమరావతి, కుమార్తె విజయ, కుమారుడు కిశోర్ ఉన్నారు. జానకీరామ్ మృతదేహానికి కేజీహెచ్‌లో పోస్టుమార్టం అనంతరం కైలాసపట్నం తరలించారు. ఆయన పార్థివ దేహాన్ని చూసి కుటుంబీకులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

వెంటాడుతున్న విషాదం

- కైలాసపట్నం ఘటనలో మరొకరి మృతి
- ఒకే కుటుంబంలో ముగ్గురు మహిళలకు తీవ్ర శోకం



మృతి చెందిన జానకీరామ్



సేనాపతి బాబూరావు



అప్పికొండ తాతబ్బు

కోటవురట్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కైలాసపట్నం గ్రామంలోని బాణసంచా పేలుడు ఘటనలో విషాదం వెంటాడుతోంది. ఒకే కుటుంబానికి చెందిన తల్లీకూతుళ్ల భర్తలను కోల్పోయిన ఉదంతంతో ఆ కుటుంబాలు కన్నీటి పర్యంతమవుతున్నాయి. కైలాసపట్నంలో ఈ నెల 13వ తేదీన జరిగిన బాణసంచా పేలుడు ప్రమాదంలో సేనాపతి బాబూరావు, అప్పికొండ తాతబాబు (పల్లయ్య) అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఇదే ఘటనలో తీవ్రంగా గాయపడి విశాఖలో చికిత్స పొందుతూ మడగల జానకీరామ్ మృతి చెందారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందడంతో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. చౌడువాడ గ్రామానికి చెందిన బాబూరావుకు, కైలాసపట్నంకు చెందిన తాతబాబు, జానకీరామ్ సొంత అల్లుళ్లు. శనివారం మృతి చెందిన జానకీరామ్, తాతబాబు ఇద్దరూ ఊహించని రీతిలో జరిగిన ఘటనలో మృత్యువాత పడ్డారు. దీంతో ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మహిళలు భర్తలను కోల్పోవడం తీవ్ర శోకాన్ని మిగిల్చింది.

అనకాపల్లి స్టేషన్‌లో విచారణకు శ్రీరెడ్డి

- సీఎం, డిప్యూటీ సీఎంలపై సోషల్ మీడియాలో
- అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నోటీసు



అనకాపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరైన శ్రీరెడ్డి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో సినీ నటి మల్లిడి విమల అలియాస్ శ్రీరెడ్డి శనివారం రాత్రి అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. ఆమెను సీఐ టీవీ విజయ్‌కుమార్ విచారించి 41ఏ సీఆర్‌పీఎస్ నోటీసు ఇచ్చారు.

29న సీఎం చంద్రబాబు రాక

... 5వ పేజీ తరువాయి

జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ముఖ్యమైన రెండు ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసింది. అందులో ఒకటి...సిరిపురంలోని ఉద్యోగ భవన్ ముందు నిర్మించిన మల్టీ లెవెల్ కారు పార్కింగ్ భవనం 'ది డెక్'. ఇది పేరుకు కారు పార్కింగ్ భవనమే అయినప్పటికీ అందులో రాష్ట్ర ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. దానికి కేటాయించగా మిగిలిన స్థలం ఐటీ సంస్థలకు ఇవ్వనున్నారు. మొత్తం 1.72 ఎకరాల స్థలంలో రూ.87.5 కోట్లతో 11 అంతస్థుల భవనం అధునాతనంగా నిర్మించారు. బేస్‌మెంట్‌లో మూడు అంతస్థులు, ఆపైన ఒకటి, రెండు అంతస్థులు (మొత్తం ఐదు అంతస్థులు) పార్కింగ్‌కు కేటాయించారు. వీటి విస్తీర్ణం 1.9 లక్షల చదరపు అడుగులు. వీటిలో 430 కార్లు, 400 ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకోవచ్చు. గ్రౌండ్ ఫ్లోర్‌ను వాణిజ్య అవసరాలకు కేటాయిస్తారు.

బీచ్ రోడ్డులో హెలికాప్టర్ మ్యూజియం

తూర్పు నౌకాదళంతో కలిసి వీఎంఆర్‌డీఏ ఆర్కే బీచ్‌లో 'యుహెచ్-3హెచ్' హెలికాప్టర్‌ను మ్యూజియంగా మార్చింది. ఇది సీ హ్యారియర్ మ్యూజియానికి, టీయూ 142 మ్యూజియానికి మధ్యన ఉంటుంది. నేవీలో సేవల నుంచి విరమించిన హెలికాప్టర్‌ను తీసుకొచ్చి రూ.2.2 కోట్లతో మ్యూజియంగా మార్పు చేసింది. ఇది పూర్తయి మూడు నెలలు కావస్తోంది. దీన్ని కూడా సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

... 5వ పేజీ తరువాయి

ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులు, పారిశుధ్య కార్మికులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అంతకు ముందు స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి అంబేడ్కర్ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చెత్త సేకరించే బండిని తొక్కగా, కలెక్టర్ విజయకృష్ణన్ దానిని తోసి అందరిలో ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, ఎమ్మెల్యే, జేసీ, తదితరులు పట్టణంలో వివిధ దుకాణాల నుంచి ఈ-వ్యర్థాలు సేకరించారు. ఈ- వ్యర్థాల సేకరణ కోసం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం స్థానిక ఆంధ్రాబ్యాంకు జంక్షన్ వద్ద చెత్తను ఎత్తే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని స్వయంగా చెత్తను ఎత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ అధికారి గిరీశ, జేసీ జాహ్నవి, జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి, ఎండీవో ఆంజనేయులు, తహసీల్దార్ రామారావు, ఈవోపీఆర్‌డీ మహేశ్, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ బండి నూకరత్నం, ఈవో నారాయణరావు, మాజీ ఎంపీపీ పెదబాబు, నాయకులు దేవరపల్లి వెంకట అప్పారావు, సకురు కోటేశ్వరరావు, గూనూరు మూలినాయుడు, వివిధ శాఖల అధికారులు, కొత్తూరు బాలికల హైస్కూల్ హెచ్ఎం ఐ.వి.రామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరుపులు

విశాఖ విద్యార్థుల ప్రతిభ

ఓపెన్ కేటగిరీలో 26, 64, 75, 86, 95, 116, 38, 212, 255, 271, 294, 311, 326, 328, 380, 407, 422, 459, 461, 481, 494 ర్యాంకులు

విశాఖపట్నం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి):

జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో విశాఖపట్నం విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ఈ ఏడాది జనవరి, ఏప్రిల్ తొలి వారంలో రెండుసార్లు నిర్వహించిన పరీక్షలలో వచ్చిన పర్సంటైల్ మేరకు ర్యాంకులు ఖరారు చేసి విడుదల చేశారు. వాటి ప్రకారం విశాఖలో కార్పొరేట్ కళాశాలలు శ్రీచైతన్య, నారాయణ, అసెంట్, శ్రీవిశ్వ, ఇతర విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. ఓపెన్ కేటగిరీలో పప్పల శ్రీహర్షవర్ధన్ 26వ ర్యాంకు, బి.విక్రమ్‌రాజ్ 64, పి.సూర్యకార్తీక్ 75వ ర్యాంకు, టినూ ఆనంద చక్రవర్తి 86, ఎ.పాండే 95, ఎం.పూర్ణసాయి 116, గణసాయి ప్రతాప్ 138, ఆర్.కార్తీక్ 212, బి.రోహిత్ దత్త 255, ఎ.సాత్విక్ 271, జ్ఞాన రుత్విక్ సాయి 294, చరణ్ కార్తికేయ 311, ఎల్.సాయి ప్రీతం 326, టి.మనోహర్ 328, ఎస్.హరిచరణ్ 380, కె.రసజ్ఞ ఏ.తారకరామ్ 407, 422, బి.మహంత్ 459, పి.సుబ్రహ్మణ్యం 461, పి.కార్తికేయ 481, వెంకట్ అరవింద్ 494వ ర్యాంకు సాధించారు. ఇంకా 1000లోపు సుమారు 50 మంది, 2000లోపు 200 మంది ర్యాంకులు సాధించారు. వచ్చే నెలలో జరగనున్న ఐఐటీ అడ్వాన్స్‌డ్ పరీక్షలకు వీరంతా అర్హులు అవుతారు. అడ్వాన్స్‌డ్ పరీక్షలో మంచి ర్యాంకు సాధిస్తే ఐఐటీలలో ప్రవేశాలు లభిస్తాయి. లేనిపక్షంలో జేఈఈ మెయిన్స్ ర్యాంకుల ఆధారంగా ఎన్ఐటీలు, ప్రముఖ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలు దొరుకుతాయి.

క్రైం... crime news

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన లోవ

మాడుగుల రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జాలంపల్లి గ్రామానికి చెందిన పినబోయిన లోవ (38) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి మాడుగుల ఎస్ఐ నారాయణరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మద్యానికి బానిసై లోవ, పనికి వెళ్లకుండా భార్య లక్ష్మితో తరచూ గొడవ పడుతుండేవాడు. దీంతో కొద్ది రోజుల క్రితం ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో లోవ మనస్థాపానికి గురై శుక్రవారం సాయంత్రం అతని పంటకళ్లం వద్ద పాకలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నారాయణరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించినట్టు చెప్పారు. కాగా, లోవకు నలుగురు పిల్లలు ఉన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన వివాహిత మృతి

అనంతగిరి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రొంపల్లి పంచాయతీ చినకొనెల గ్రామానికి చెందిన కోసూరు రాములమ్మ (20) చెందారు. రాములమ్మ మూడు క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులు వెంటనే ఎస్.కోట ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పగా, ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు విజయనగరం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చిక్సిత పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

ఉమ్మడి జిల్లాలో 1,139 టీచర్ పోస్టులు

... 5వ పేజీ తరువాయి

చేయనున్నారు. దీని ప్రకారం ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వ, జడ్పీ, ఎంపీపీ, మునిసిపల్, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో అన్ని కేటగిరీలు కలిపి 1,139 ఖాళీలు భర్తీ చేస్తారు. వీటిలో 574 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ పోస్టులు, 560 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లో ఐదు పోస్టులు ఉన్నాయి. వీటితోపాటు జోన్-1 (ఉత్తరాంధ్రలో పాత మూడు జిల్లాలు కలిపి)లో అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని కేటగిరీలు కలిపి 400 పోస్టులు భర్తీ చేస్తారు.

560 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు

స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో 560 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జడ్పీ, ఎంపీపీ, మునిసిపల్ పాఠశాలల్లో 495, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 65 ఖాళీలు ఉన్నాయి. వీటిలో తెలుగు 33, హిందీ 39, ఇంగ్లీష్ 55, గణితం 66, భౌతికశాస్త్రం 63, జీవశాస్త్రం 58, సాంఘిక శాస్త్రం 96, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు 139 ఉన్నాయి. సెకండరీ గ్రేడ్ టీచర్ ఖాళీలు మైదానంలో అన్ని యాజమాన్యాల పరిధిలో 239, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 335 ఖాళీలు ఉన్నాయి. మైదానం కంటే ఏజెన్సీలోనే ఎస్జీటీ ఖాళీలు ఉన్నాయని గుర్తించారు. కాగా నగరంలో జువెనైల్ సంక్షేమ శాఖ పరిధిలో బాలల కౌమార పాఠశాలల్లో ఎస్జీటీ పోస్టులు నాలుగు, స్కూలు అసిస్టెంట్ పోస్టు ఒకటి వెరసి ఐదు ఉన్నాయి.

జోన్-1 పరిధిలో 400 ఖాళీలు

ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలతో ఉన్న జోన్-1 పరిధిలో ఏపీ రెసిడెన్షియల్, మోడల్, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల్లో 400 ఖాళీలున్నాయి. పీజీటీ పోస్టులు 73, టీజీటీ 299, పీడీలు 6, పీఈటీలు 22 ఖాళీలున్నాయి. ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు వచ్చే నెల 15వ తేదీ వరకు స్వీకరిస్తారు. వచ్చే నెల 20వ తేదీ తరువాత మాక్‌టెస్టులు నిర్వహిస్తారు. 30వ తేదీ నుంచి అభ్యర్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ ఆరు నుంచి జూలై ఆరో తేదీ వరకు ఆన్‌లైన్‌లోనే రాత పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలు ముగిసిన రెండు రోజుల్లో కీ విడుదల చేసి దీనిపై వారం రోజులపాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఆ తరువాత ఏడు రోజుల్లో ఫైనల్ కీ విడుదల చేస్తారు. ఆ తరువాత వారం రోజులకు మెరిట్ లిస్టు విడుదల చేస్తారు. అంటే జూలై నెలాఖరుకు డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

విశాఖలో గూగుల్ డేటా సెంటర్

తర్లువాడలో 250 ఎకరాలు గుర్తింపు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ప్రపంచం ఐటీ దిగ్గజం గూగుల్ సంస్థ విశాఖపట్నం రాకకు మార్గం సుగమమైంది. వారికి అవసరమైన భూమిని జిల్లా అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. జిల్లా కేంద్రం నుంచి 26 కి.మీ. దూరానున్న ఆనందపురం మండలం తర్లువాడలో 250 ఎకరాలు గుర్తించింది. ఇది ఆనందపురం మండల కేంద్రానికి మూడు కి.మీ., జాతీయ రహదారి-16కు 1.5 కి.మీ. దూరంలో ఉంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహ్వానాన్ని అందిపుచ్చుకొని విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని 2024 డిసెంబరులోనే గూగుల్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఆ సంస్థ గ్లోబల్ నెట్‌వర్కింగ్ వైస్ ప్రెసిడెంట్ బికాశ్ కోలే విశాఖపట్నం వచ్చి అనువైన భూముల కోసం పలు ప్రాంతాలను పరిశీలించారు. సుమారుగా 80 ఎకరాలు అవసరం అవుతుందని జిల్లా అధికారులకు తెలిపారు. విశాఖ జిల్లా మొత్తం సిటీ కావడం ఒక్క భీమునిపట్నం నియోజకవర్గంలోనే గ్రామీణ ప్రాంతాలు, పెద్ద సంఖ్యలో భూములు ఉండడంతో అధికారులు వాటినే గూగుల్ ప్రతినిధులకు చూపించారు. అనేక చర్చలు అనంతరం తర్లువాడ భూములనే గూగుల్‌కు ఇవ్వాలని నిర్ణయించినట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఇప్పటికే మధురవాడలో హిల్ నంబరు 4పై అదానీ డేటా సెంటర్ పనులు జరుగుతున్నాయని, తర్లువాడలో మరో డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేస్తుందని, దీంతో విశాఖపట్నం పెద్ద డేటా సెంటర్‌గా మారనుందని గంటా వెల్లడించారు.

డ్రోన్ల నిఘాతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

... 5వ పేజీ తరువాయి

జాతీయ రహదారిపై 10 హైవే మొబైల్ వాహనాలతో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నాం. జిల్లాలో 24 బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో వేగ నిరోధక చర్యలు చేపట్టాం. వాహనదారుల నుంచి జరిమానా వసూళ్లలో రాష్ట్రస్థాయిలో జిల్లా ఐదవ స్థానంలో ఉంది. రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: నేరాలు అదుపులో ఉన్నాయా?

జవాబు: జిల్లా పరిధిలో 7,500 పైగా ఉన్న కేసుల్లో 3,700 పరిష్కరించాం. ఇటీవల 23 చోరీ కేసులకు సంబంధించి 63 తులాల బంగారాన్ని రికవరీ చేశాం. వేసవి సెలవుల నేపథ్యంలో ఇళ్లలో చోరీల నియంత్రణకు ఏడు లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్స్‌ను అందుబాటులో ఉంచాం.

ప్రశ్న: మహిళల రక్షణకు చేపడుతున్న చర్యలు ఏమిటి?

జవాబు: జిల్లాలో 32 శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశాం. ఈ టీమ్ సభ్యులు కళాశాలలు, పాఠశాలల పరిసరాల్లో గస్తీ కాస్తారు. ఈవ్ టీజింగ్ వంటివి జరగకుండా చర్యలు తీసుకుంటారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	98.00
లైవ్ ధర	118.00
విత్ స్కిన్	206.00
స్కిన్ లెస్	216.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	425
విజయనగరం	429
శ్రీకాకుళం	429

CLASSIFIEDS

TDR FOR SALE
WITH COMPLETE TRANSFER PROCESS
8897566991

COMMERCIAL SPACE FOR SALE/ LEASE
5,400 Sft COMMERCIAL Single floor at PEDAWALTAIR, Near Visakha Eye hospital, 100 ft Road.
9177312349

FLAT FOR SALE

★ Sai Lakshmi Nivasam: Madurawada Revallapalem 3BHK, North Facing 1450sft + 100sft for car parking. 15years old 48 L. No Bargain. Cont: 90300 31739. AJV_231116

★ G+3 Building, 7000 sft. 3 BHK (1) 2 BHK (5) E/F, Lift, Car Parking at Prasanthi Nagar, Near Sivalayam, PENDURTHI, VSP. Ph: 99492 27994 AJV_231187

★ 2 BHK Flats for Sale, 830 Sft. East facing & Lift, Car parking. A.V.N. College Road, Vizag. Cont : 6302861736, 7997001188. AJV_231135

KURMANNAPALEM VUDA 167 SQ.YDS.TWO FLOOR INDP.HOUSE FOR SALE.
LOOKING FOR A DREAM HOME ? We will search the Plot and Build your home At your required BUDGET
Contact us 99128 85666

SITE FOR SALE
Site for Sale: 0.77 Acre site abutting road North East face at Bheemannadorapalem (near Pendurthi) with Mango garden, 1RK house, open well, panchayat tap, electricity connection etc.
CH V RAMAMURTY 9441482390, 9619981390

PLOTS FOR SALE

★ కొత్తవలస - దేవరాపల్లి రోడ్డు ఆనందపురం దగ్గర 30 అ॥ వైట్ మిక్స్ రోడ్, కాంక్రీట్ డ్రైనేజ్, ల్యాండ్ కన్వర్షన్, ప్రహరీ, ఎంట్రన్స్ గేట్‌తో 100 గ॥ ఇంటి స్థలం 3 లక్షలకే స్పాట్ రిజి & 3, 6, 12 వాయిదాల్లో. సంప్ర॥ 9000953954 AJV_4717

JOBS

★ A Well Estd. Org. Wanted the below Positions for VSP Branch. 1) Chief Managers: M/F, Qlf: Rtd. Managers and above Cadres State & Central. 2) Business Devopment Managers : M/F, Age: 30 yrs. and above. Minimum 1 Year Exp. in Banking, Non-Banking, Chit Fund Companies and Any Insurance Sectors, 3) Part Time Jobs and Work from Home Jobs are available. Salary Negotiable. Interviews at Office Premises on Today & Tomorrow. Cont.: S.Visweswara Rao - 9985461280, Saroja - 8143216984 AJV_231175

HOUSE FOR SALE

★ South-Facing G+1 old tiled house for sale. 123.50 square yards. 25' road, lane Opp.BSNL, Dabagardens. Phone: 9440897480 AJV_231223

WANTED

★ WANTED STAFF & TEACHERS (Pendurthi) * P.R.O's - SALARY 20,000. * Primary and Higher Teachers for School in Pendurthi. Cont.: 9111772777 AJV_231186

LAND FOR SALE

★ అనకాపల్లి, మారేడుపూడి, లక్ష్మీనరసింహ లేఅవుట్ ప్రక్కన ఎ.2-70 సెంట్లు కలెక్టరు బంగ్లా దగ్గర. సంప్ర॥ 9346292339, 9949948958 AJV_231189

★ 2 Acrs of mango grd, with complete fence, borewell, pump, 22+44. shed for dairy farm 900 teakwood plants for sale Nr., Alamanda & 70 cents of Mango grd, Sale. Ph. 98483 72035 /9866699996. AJV_231196

★ Jami - S.Kota Road 5.2 acres @ 43 lakhs per acre 500 mtrs from Main Road, Nr. Green Field Highway Jami Exit, suitable for Farm Houses etc. Cont.: 95505 40096 AJV_01

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

TO-LET COMMERCIAL

★ Commercial Space 1350+ sq.ft. carpet. Lease / Rent. Rushikonda. Near GITAM. Cont.: 7207679228 AJV_231190

For Advertisement Contact : 9963231176, 9966165093